ఇతర స్కూళ్ళు			
మోడల్ స్కూల్ (విద్యానగర్)	58	46 (20)	87
కలిగిరి	58	46 (11)	80
కోవూరు	88	66 (25)	76
తిమ్మారెడ్డిపల్లె	10	7	70
అనంతసాగరం	71	52	73
కాకొల్లువారిపల్లె	98	67 (17)	68
వాకాడు	22	13	59
మహిమలూరు	42	22 (11)	52
ఆత్మకూరు			
బాలికలు	69	37 (9)	49
కరటంపాడు	22	10 (2)	45
ఆత్మకూరు బాలురు	136	48 (6)	35
కట్టెపాడు	33	7 (1)	21
కొండబిట్రగుంట	11	2	18
కొడిమెర్ల	12	2	17
దర్గాఎల్లిపాలెం	60	10 (3)	17
ఎ ఎస్ పేట	45	7	15
గుండవల్లపాడు	30	8	40

ఇంటర్ ఫలితాలు

నెల్లూరు			
వి ఆర్ ఆర్	30	12 (3)	40
వి ఆర్ కల్లు	346	141 (44)	35
కావలి–			
జవహర్ భారతి	492	253 (102)	51
ఎ బి ఎం	86	11 (4)	13
కోట జూ. కాలేజి	42	36 (7)	62
గూడూరు గవర్నమెంటు కాలేజి	104	60 (22)	30
అల్లూరు జూ. కాలేజి	120	28 (12)	25

(బ్రాకెట్లలోని అంకెలు ఫస్ట్ క్లాసులు)

"కాలేజికి ఇల్లు బాడుగకు కావలెను"

నెల్లూరు దర్గామిట్టలో వుంటున్న వి.వి. రమణారెడ్డి జూనియర్ కాలేజి అద్దె భవనంలో నడుస్తోంది. ఇంటర్మీడియట్ ఎగ్జిబిట్‌లో కాలేజీ ఇంగ్లీష్‌ వెంకొల్లారు తీర్పు: అయితే అందుకు పరిశ్రమగా ఆర్భాటంగా చెప్పి బోర్డు పెట్టారట. కాలేజి విద్యార్థులు కాలేజి..బస్సులో విమర్శిస్తూ వున్నారు.

అయితే ఇల్లు ఎప్పుడు దొరుకుతుందో తెలియని అనిశ్చిత స్థితివల్ల విద్యార్థులు అయోమయంలో పడిపోతున్నారు.

ప్రియుడి చేతిలో ప్రేయసి చావు!

కరీమున్నీసా అనే యువతిని ఆమె ప్రియుడే హత్య చేశాడట.

కరీమున్నీసాకు, షౌకత్ అనే వ్యక్తితో చాలా కాలం క్రితం వివాహమైందట. వారికి ముగ్గురు పిల్లలు కూడా వున్నారట. అయితే ఇటీవల కొంతకాలంగా ఆమె భర్తను వదిలి, మస్తాన్ (25) అనే యువకుడితో సంబంధం పెట్టుకుని వేరే కాపురం చేస్తున్నదట. అయితే తిరిగి ఆమె మనసు మార్చుకుని తిరిగి భర్త దగ్గరకు వచ్చేసిందట.

దీనితో మస్తాన్ ఆగ్రహించి, 21 తేది ఉదయం పెన్నానది దగ్గర వెళ్లి అక్కడ కలిసి చెప్పిందట. అమెను తిరిగి తనతో వచ్చేయమని ఒత్తిడి చేశాడట. ఆమె నిరాకరించడంతో కత్తితో పొడిచాడట. అంతే, కరీమున్నీసా అక్కడే ప్రాణాలు విడిచింది.

విషాదంతో హత్య

మైపాడు సముద్రతీరంలో 20 తేది రాత్రి వేణు కని (20) అనే నెల్లూరు కామాటివీధి యువకుడిని, అతని స్నేహితులే పొడిచి చంపారట. 20 తేది సాయంత్రం కని, లక్ష్మణరావు, చిన మస్తానయ్య అనే ఇద్దరు స్నేహితులతో కలిసి షికారుగా మైపాడుకు వెళ్ళారట. అక్కడ ఖుషీగా వీళ్ళు తాగుతున్నారట. అదిషాలోనే ఏదో పేచీవచ్చిందట. అంతే మిగిలిన ఇద్దరూ కలిసి కత్తితో కనిని పొడిచారట.

పోలీసులు ఈ ఇద్దరు 'మిత్రుల'ను అరెస్టు చేశారు.

డాక్టర్ చెల్వపిళ్లె

అపోలో ఆస్పత్రిలోని ప్రసిద్ధ హృద్రోగ నిపుణుడు డాక్టర్ చెల్వపిళ్ళె 30 తేదీ నెల్లూరులో గుండె జబ్బులు గల్గిన 80 మందిని పరీక్ష చేసి, సలహా ఇచ్చారు. వైద్యం సేవాసంస్థ ఆధ్వర్యంలో జరుగుతుంది వైద్య శిబిరం, అవసరమైన రోగులు వస్తుంపేటలోని డాక్టర్ కె సుబ్రహ్మణ్యంగారి దగ్గర పేరు నమోదు చేసుకోవాలట.

మోటార్ సైకిల్‌తో గారడి

కళ్ళకు గంతలు కట్టుకుని మోటార్ సైకిల్ నడిపే గారడీ తరచు పత్రికలలో చదువుతున్నాం. నెల్లూరీయులకు మాత్రం కొత్త! 16 తేది ఉదయం విజయవాడకు చెందిన గోవింద్ అనే 18 ఏళ్ళ పిల్లవాడు ఈ ఫీట్‌చేసి సంభ్రమం కల్గించాడు. టౌన్‌హాల్ నుంచి ఎసి బొమ్మ: అక్కడ నుంచి సుబేదారుపేటమీదుగా వినాయకహాల్, తిరిగి టౌన్‌హాలు వరకు మోటార్ సైకిల్ అతివేగంగా నడిపాడు.

అదే సాయంత్రం విజయవాడకే చెందిన ప్రొఫెసర్ టి.వి.రావు హిప్నటిజం ప్రదర్శనకూడా జరిగింది. బాగుంది. కళాభారతి సంస్థ ఈ కార్యక్రమాలు ఏర్పాటుచేసింది.

అంధుల స్కూలుకు అడ్మిషన్లు

కళ్యాణ్ బ్రహ్మచారి ఒకే ఒక మహిళ పట్టుదలతో ప్రశంసనీయంగా నడుపుతున్న, దర్గామిట్టలోని విశ్వభారతి అంధుల పాఠశాలకు ఇప్పుడు అడ్మిషన్లు జరుగుతున్నాయి. 8 ఏండ్ల వయస్సు దాటిన అంధ బాలబాలికలు ఆగస్టు 15 తేది లోగా దరఖాస్తు చేసుకోవాలి. అక్కడ విద్యే కాక, విద్యార్థులకు వసతి కూడా ఉచితమే. 100 మంది పిల్లలకు వసతి వుందట.

ఈ ఏడాది ఈ స్కూలు నుండి 10వ తరగతి పరీక్ష వ్రాసిన ఒక అంధ విద్యార్థి ఫస్ట్‌క్లాసులోను, ఇద్దరు సెకండ్‌క్లాసులోను పాసైనారట. జిల్లాలోని అంధవిద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని స్థాపకురాలు శ్రీమతి పి. రాజమ్మ కోరుతున్నారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి	1550-00
2608		1400-00
ఐ. ఆర్. 20	,,	1375-00

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	8.5 అ.
సర్వేపల్లి ,,	(ఖాళీ)
నెల్లూరు చెరువు	9.3 అ.

బాలచెన్నయ్య

(6వ పేజీ తరువాయి)

నిర్బంధించి విదారించమనండి నిజం బయటపడుతుంది. ప్రజాభిప్రాయం కోరదలుస్తుంటే అదేం నిరాకరిస్తాడు?

గతవారం మా ప్రాంతంలో రెండు విధాలుగా నష్టం జరిగింది: పాపం, ఒక టికి చేతికందొచ్చిన ఆదాయం పోయింది; కార్యకర్తలకు ఎంతో నష్టం జరిగింది. ఈ విధంగా మేము దరిదాపుల కుందవు పొయినొట్టాము. పాపపుణ్యాలంతా మా శ్రీకృష్ణ చుట్టుకుంటుందో మరి.


బాలచెన్నయ్యగారూ! నిష్కల్మష హృదయంతో చెప్తున్నాము; వ్యక్తిగతంగా మిమ్ములను వ్యాపకవశరాంబే వ్యతిరేకం మాకు ఏకోశానాలేదు; ఎంతో భవిష్యత్తు వుండవలసినవారు. వాలుగేళ్లకే రాజకీయజీవితానికి మంగళం పాడుకోకుండా జాగ్రత్త పడాలనేదే మా సంకల్పం. పులికి పడకుండా నడుకోవడం వివేకంగా వుంటుంది.

——

Hurry up SECOND SUPPLIMENTARY DRAW IS DUE IN JULY

At last, you can ride the way the world does!

IND-SUZUKI AX 100



- High performance engine with reed valve. 100cc 8.25 h.p
- Maximum speed 90 km/hr.
- Separate lubrication system
- Good fuel efficiency - 65 km/litre
- Electronic ignition
- 4-speed gears
- Superb styling, with specially designed suspension and durable frame



IND-SUZUKI Watch it take over the Indian roads.

Please book Immediately & get your name included ....

M. G. BROTHERS

Dargamitta – NELLORE – 524 003

Phones: 4976, 3306,

MORE THAN 20,000 JOBS
ON COMPUTORS ALONE IN 1985.

Wanted First Class Graduates and Post Graduates Apply within 7 days.

For the first 200 Candidates Ready Jobs with us Next Examination 25th September 1985

Per BATCH 10 CANDIDATES
COURSE DURATION : 3 MONTHS

Computer Programming in Basic (For Under Graduates)

Advanced Computor Programming in Basic (For Graduates)

COBAL – FORTRAN – DBMS
For Details Contact : Phone 6227,

National Institute of Computer Management.......
N. I. C. M, Member of C. S. I. Bombay

C/o. Simco Computers
Opp. Dist. Court, Dayakar Reddy Buildings
NELLORE-524 004 (A. P.)



ఇదిగో! క్రొత్త

ప్రెస్టేజ్

ఫోన్: 4212

బాబు ఎలక్ట్రానిక్స్

కావుపీధి నెల్లూరు ట్రిక్స్


Sri Sarvodaya (Arts & Science) College, Nellore

REOPENING DATE 9 JULY 1985

Gourses offered	Combinations available
B. A.,	(1) A.E.S. (2) H.E.P. (3) M.E.S. (Telugu Medlum)
	(4) Commerce, Economics & Rural Banking (Restructured conrse Telugu Medium)
B. Se.,	(1) B.Z.C. (2) Z.P.C. (3) M P.C (Telugu Medium)
	(4) Maths, Physics & Electronics (Restructured course-Telugu Medium)
B. Com.,	Compulsory Subjects and Group-III Optionals English and Telugu Medium
Intermediate	(1) B. P. (2) M. P. (3) C.E C English & Telugu Medium
	(4) H E C. Telugu Medium.

Appiication forms and Prospectus can be had from the Principal on payment of Rs 6/- in person Rs. 7- by Crossed Postal Order drawn in favour of the Principal. Applications duly filled in with required enclosures shall reach the Principal with registration fee of Rs 2/-either in cash or by Crossed Postal order drawn in favour of the Principal with in 25 days after the pubiication of the results of respective qualifying examtnations Extension of last date of registration, if any, wlll be notified on the College notice board,

-V. MADHAVA RAO M A., Ll. B.
Principal.



CROWN-TV

COLOUR-B & W TV'S

Authorised Dealers:

PHONE : 5428

STEREO SOUNDS

(TV'S & HOME APPLIANCES)

16,1087-E, TRUNK ROAD. NELLORE-1

OUR SERVICE TELLS THE DIFFERENCE

కర్ణ ఏజెన్సీస్

H.O.15/1027 వారివీధి, B.O.24/1386 వెంకటాచలపల్లి
15/343 A (ట్రంక్ రోడ్-డైమండ్ క్రాస్ ఎదురు)
నెల్లూరు ఫోన్: 4343

స్టాక్ పాయింట్:

కోరమాండల్ సిమెంట్

విశ్వాసానికి పటుత్వానికి

సాటిలేనిది

It has class. World class!



COLOUR Solidaire -that seldom fails!

Colour & B. & W.

అతరైజ్డ్ డీలర్లు:

శ్రీదేవి ఏజన్సీస్

5, రాయాజీవీధి, నెల్లూరు

ఫోన్ : 5994,

Phone: 6336

శ్రీ చదలవాడ

కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్

టెక్నిమిట్టి (DRDA ఆఫీసు దగ్గర)

నెల్లూరు- 524 003

A. M. I. E.

ప్రారంభం : 17-7-85

B. Tech. జె.ఎన్.టి.యూనివర్సిటీ సిలబస్

WANTED

A Lady tutor with experience for two elementary class children. Interested persons are requested to attend an interview at 16/1176. Kasturidevinagar. Nellore on 23—6—85 at 4 P. M.

V. RADHAKRISHNA

for all types of

PRINTING

SARATHY PRINTERS

Danduvari Street

Nellore-524 001

తెల్లటి సూటింగులు, షర్టింగులకు

విమల్ సిల్క్-హౌస్

కావుపీధి* నెల్లూరు

VIMAL Raymond's

సంతాపము

వన్నెరెడ్డి దశరథరామిరెడ్డి సమ్మంధీ [illegible] పదవిరు వవ్వతో వడుకరించు శాంతిస్వరూపా, యొక్క సౌహార్దపూర్వకమైన అభిమానములవు మరువలేము వీయొక్క ఆత్మీక పరమపోదు చింతిల్లుచూ వీ ఆత్మకు శాంతి ప్రసాదించవలసిందిగా దేవుని ప్రార్థించుచూ కుటుంబసభ్యులకు హార్దిక సంతాపము తెలియ జేయుచున్నాము.

ఈదూరు శ్రీహరినాయుడు
బూదవం

లక్ష్మీ సరస్వతి ట్యుటోరియల్స్

(ముని ఎడ్యుకేషనల్ సొసైటీవారి ఆశ్వర్యము లో)

29, కావుపీధి - నెల్లూరు.

B.Ed.,

కామన్ ఎంట్రన్స్ కోచింగ్ సెంటర్

అనుభవము కలిగిన విద్యాకళాశాల అధ్యాపకులచే

శిక్షణ ఇప్పబడును

B. A., B. Sc., B. Com.,

మూడవ సంవత్సరం పరీక్షలు వ్రాసినవారుకూడా అర్హులు.

గత సంవత్సరం 97% ఫలితాలు సాధించిన సంస్థ.

కొద్దిసీట్లుమాత్రమే వున్నవి.

PLAN YOUR WORK WORK YOUR PLAN

Estd : 1979 Phone: 3386

Sri Balaji Vidyalayam

21-33A, BalajiNagar (Milk booth Street)

NELLORE - 524 002

TUTION COACHING

Admissions are open to classes

VII to X (English Medium only)

Number of students are limited in each class. For efficient coaching and individual attention and best results, get coaching in "SRI BALAJI VIDYALAYAM"

We secured 80% results in the academic year 1984-85

For details please contat :

—CORRESPONDENT

త్రిగుణా టైరాక్స్

ఏజెన్సీ-కండీషన్డ్

అసెమ్మినియం ప్రింట్స్ (బ్లాక్ ప్రింట్స్)

జాబ్ వర్కింగ్ (ఇంగ్లీష్ & తెలుగు)

డూప్లికేటింగ్

సకాలములో వేసి ఇవ్వబడును

బిల్లాకోర్టు ఎదుట నెల్లూరు

వెంగళరావు

(మొదటి పేజీ తరువాయి)

...యాయులైన ఒక కులంవారికి పిసిసి లో ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించి తమ కులాన్ని చిన్నచూపుచూశారని ఇంకో కులం నాయకులు ఆయనమీద మండి పడుతున్నారు. ప్రస్తుతం వీరంతా మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్‌ను ముందుకుతోసి డ్రామా నడిపిస్తున్నారు. కృష్ణాజిల్లాలో పిన్నమనేని కోటేశ్వర రావు, కె. ఎల్. ఎన్. ప్రసాద్ వర్గానికి బద్ధశత్రువులై పి సి సి లో ప్రాతినిధ్యం పొందలేకపోయిన పాలడుగు వెంకట రావు, పిసిసి మాజీ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి మరో మాజీమంత్రి శ్రీ కేశవరావు ఆయనతో జతకలిసారు. వీరంతాకలిసి రాష్ట్రంలో త్వరలో భూక్రాంతి ఉద్యమాన్ని చేపట్టనున్నామని ఇటీవల ప్రకటించారు. ఈ ఉద్యమం విషయమై పిసిసి అనుమతి తీసుకోవలసిన అవసరం తమకులేదని వారు అన్నారు. శ్రీ వెంగళరావు నాయకత్వంలో పార్టీ పునరుజ్జీవనానికి బాగా కృషిజరుగుతున్నందువల్ల తామెక్కడో మరుగున పడిపోతామేమోనని వీరు ఈ ఉద్యమానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ ఉద్యమంద్వారా పార్టీలో వెంగళరావు ప్రాభవాన్ని ఎదుర్కోవాలని అవసరమైతే ఆయనను తప్పించడానికికూడా ప్రయత్నించవచ్చునని అనుకొంటున్నారట. అయితే శ్రీ వెంగళరావుమాత్రం, వీరియత్నాలను చిరునవ్వుతో కొట్టిపారేస్తూ వ్యక్తిగత స్థాయిలో వారు ఉద్యమంతలపెడుతున్నారని పి సి సి కి సంబంధంలేదని అంటున్నారు. పార్టీకి ప్రస్తుతంవున్న కార్యక్రమం ఇల్లు చక్కదిద్దుకోవడమేనని ఆయన అంటున్నారు.

అక్కినేని

(మొదటి పేజీ తరువాయి)

పార్టీకి సేవచేయవచ్చునని అనుకొంటున్నారు. శ్రీ నాగేశ్వరరావును కాంగ్రెస్ (ఐ) లోకి రప్పించడంలో పిసిసి (ఐ) అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు ప్రమేయంకూడా ఉందని అంటున్నారు.

రామారావు పరిపాలన తీరు పట్ల శ్రీ నాగేశ్వరరావు ఇటీవల కాలంలో తన సన్నిహితులవద్ద తీవ్ర అసంతృప్తిని వెల్లడిస్తున్నారట.

లౌక్యాన్ని ప్రదర్శించడంలో దిట్ట అయిన నాగేశ్వరరావు శ్రీ రామారావు అధికారం స్వీకరించగానే ఆయనకు మద్దతు ప్రకటిస్తూ నటుడిగా తీసుకున్నట్లుగానే ముఖ్యమంత్రిగా కూడా రామారావు అవార్డులు సాధించినప్పుడే నటనకు సార్థకత లభిస్తుందని అన్నారు. అయితే రామారావు పరిపాలన ప్రశాంతంగా చేయలేకపోవడమేకాక తనకుటుంబ ఆస్తులను పెంచుకోవడంపై శ్రద్ధ చూపుతున్నందుకు శ్రీ నాగేశ్వరరావు ఆయనను విమర్శిస్తున్నారని తెలుస్తున్నది. మనసులో శ్రీ రామారావు అంటే వున్న అయిష్టతను బహిరంగంగా వెల్లడించే సమయం వచ్చిందని ఆయన అనుకుంటున్నారని. కాంగ్రెస్ (ఐ) లో చేరాలని శివాజీ గణేశన్ కూడా శ్రీ నాగేశ్వరరావుకు సలహా ఇచ్చారని తెలుస్తున్నది.

— —

ఇంటరు ఫలితాలు

కె. ఆదిశేషయ్య

ఎనభై రెండులో నలభైయారు
ఆపైఏడు ముప్పైనాలుగు
గడచిన ఏడు నలభై
మరి యీ ఏడు ముప్పైఐదు.

ఇవేటీ మాష్టార్లు
మన యింటర్ ఫలితాల ఖాతాలు.
దిగజారుతున్నాయి
మన విద్యాప్రమాణాలు.

ఏడో తరగతి కామన్
పదో తరగతి పబ్లిక్
రెండూ దాటి యింటరుకొస్తే
యిక్కడా మరోపెద్ద ఫుల్‌స్టాప్

కారణాలు మెన్నెన్నో
మోయలేని సిలబస్ భారం
చీటికిమాటికి సమ్మెలహోరు
అంతకుమించి రాజకీయాలజోరు

అందుకోండి అమ్మాయిలు
అభినందనల పరంపరలు
ముప్పైఏడు శాతం ఫలితం
గుడ్డిలోమెల్ల. అబ్బాయిలకంటె

మహేష్ ప్రదీప్, కిరణ్, మురళీ
చదువులతల్లి ముద్దుబిడ్డలు మీరు
ఈనాటి మేటి విద్యార్థులేకాదు
రేపటి జాతిరత్నాలూ మీరే.

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	40-00
ఆరునెలలకు „	20-0(

గండవరంలో మాగాణి అమ్మబడును

గండవరం గ్రామంలో ఊరికి దక్షిణంగా రెండు ఫర్లాంగుల దూరంలో మెయిన్‌రోడ్డునానుకొని, కనిగిరి రిజర్వాయర్ పారుదల, ఫిల్టర్ పాయింట్ సౌకర్యం అన్నిపంటలకు అనుకూలమైన ఇరవైనాలుగు ఎకరాల మంచి మాగాణి భూమి అమ్మబడును. వివరాలకు :

గోతం గోపాలురెడ్డి, గండవరం
కోవూరు తాలూకా-నెల్లూరు జిల్లా


ఇన్‌ఫ్యాంట్ జీసస్ పబ్లిక్ స్కూలు, సింహపురి పబ్లిక్ స్కూలు, నెల్లూరు సెంట్రల్ స్కూలు మొదలగు స్కూళ్ళ యూనిఫారంలు మా వద్ద లభించును.

అన్ని స్కూళ్ళ యూనిఫారం వస్త్రములకు
(కాటన్, టెరికాటన్‌లలో)



మోడరన్ స్టోర్స్
ట్రంక్‌రోడ్డు, నెల్లూరు-1

●● సంస్మరణ



శ్రీ బెల్లంకొండ రమణయ్యనాయుడు
(గంగదేవిపల్లి)

శ్రీ మహాలక్ష్మి లెమన్ కంపెనీ
గూడూరు

స్నేహ సౌహార్దాలకు ప్రతీక – వాత్సల్య మమతానురాగాలకు ప్రదీపిక
క్షణక్షణం అనుక్షణం – అతని స్మరణం
మా మనసులలో మమేకమై – తాదాత్మ్యమై అమరమై
చిరకాలం చెరగిపోని – అనుబంధమై
సదా సంస్మరణజీవమై నిలచి నిండిపోవాలి.

అతని ఆత్మకు శాంతి ప్రసాదించాలని ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తూ

తిలక్ రాజ్ వాహి	తలమంచి శిద్దారెడ్డి
లెమన్ మర్చెంటు	లెమన్ మర్చెంటు (GTS)
New Azadpur, Subzi mandi	గూడూరు, నెల్లూరుజిల్లా
DELHI – 33	

• శ్రద్ధాంజలి •



శ్రీమతి అమరా వెంకటసుబ్బమ్మగారు

తేది 10-6-85 సోమవారం రాత్రి గం॥ 11-45 ని లకు స్వర్గస్తురాలైనది. ఆమె పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

అమరా శివరామయ్య మరియు
కుటుంబ సభ్యులు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విద్యానగర్, (వాకాడు) నెల్లూరు జిల్లా

వేలం నోటీసు

ఇందువలన యావన్మందికి తెలియజేయుటయేమనగా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా విద్యానగరు - వాకాడు (నెల్లూరుజిల్లా) బ్రాంచిలో ఈక్రింద కనబరచిన అకౌంట్ నంబర్లుగల బంగారునగలపై తీసుకొన్న అప్పు రెండు సంవత్సరములు మించియున్నను చెల్లించని వారికి నోటీసులు పంపించి యున్నది. అట్టివారు తక్షణం సదరు అప్పు మొత్తములను చెల్లించని ఎడల వారు బ్యాంకులో తాకట్టు యుంచిన బంగారు నగలను తే 22—6—85 ది సాయంత్రం 2 గంటలకు విద్యానగరు వాకాడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి ఆవరణములో బహిరంగముగా వేలం వేయబడునని తెలియజేయడ మైనది.

Agl. Loan. Nos.
11/1246 1278 1512 1523 12/167 12/170

వేలం షరతులు

1. వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా రు. 300/- ధరావత్తు చెల్లించవలయును.
2. బంగారు ఆభరణములు విడివిడిగా వేలం వేయబడును. (కమ్మలు, ఉంగరములు వగైరా చిన్న చిన్న వస్తువులు వీలును బట్టి జతలుగా వేలం వేయబడును.)
3. వేలంలోని ప్రతి వస్తువు హెచ్చుగా పాడినవారికి ఇవ్వబడును. వారు పైకం తక్షణం చెల్లించవలయును. అట్లు చెల్లించని యెడల ధరావత్తు మొత్తము వాపసు ఇవ్వకుండుటకు బ్యాంకువారికి అధికారము గలదు.
4. ఏ ఆభరణమునకైననూ బ్యాంకువారు నిర్ణయించిన కనీసపు ధర రాని యెడల సదరు వస్తువు వేలము వేయకుండా నిలుపుటకు బ్యాంకువారికి అధికారము కలదు.
5. వేలము తేదీన అవసరమైన యెడల వాయిదా వేయుటకు లేదా వేలము మధ్యలో నిలిపివేయుటకు కూడా బ్యాంకువారికి అధికారము కలదు.
6. ఈ వేలము విషయంలో తుది నిర్ణయం బ్రాంచి మేనేజరు వారిది. ఇతర వివరములకు బ్యాంకు పనిచేయువేళలలో బ్రాంచి మేనేజరు గారిని లేదా వారు అనుమతించిన ఆఫీసర్లను గాని కలుసుకొని సంప్రదించవలెను.

వేలము వేయబడు వస్తువుల వివరములు బ్యాంకు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

బ్రాంచి మేనేజరు
విద్యానగర్ (వాకాడు)

శివారెడ్డి పద్యాలు

రెట్టమతము

రాజీవయ్యగాంధి రష్యాకు వెళ్ళేదైతె
అమెరికాకు రాండి అగ్రహమ్మ.
తమవునుపుంట అమెరికాకెళ్తె రాజీవ
రష్యయాకు కంది తగదగుంది।

తెందూ తెందే కోవ
ర్ధండీ రాజీవ! కదవదాటి ఎందుకి
దంటుగ్రాద్దమ్ము, ఎట్నో
గంతముద వ్వంది,
మున్సు గడచిపొయ్యిందీ।

నిక్కు జాతికెల్ల చెరిపొయ్యేకాలమ్మ
బాపుకించె పైమయిపోయింది,
ఉగ్రవాదులంట పుత్తిదీసిపోశేస్తె
బోల, జై దిశిక వాలునాంట।

మా ప్రధానమంత్రి మణిపూస రాజీవ
విర్రవిగుసుకుంటె ఎక్కజేస్తె
కములు, అమెరికాకు కళ్ళెల్లు అగచాటు
దిక్కు మొక్క లేండు తిక్కటావు।

మంచివాడు చాల మర్యాదగలవ్యక్తి
రీగవని ప్రతీది నాగులకును
పాలుబోసి యిండ్యపైకి బంపిస్తారు,
నాగునదప్పు యింతకీగనీవు।

పాకు దొంతనమును వంపించసాగావు
మందుగుండు చాటుమాటు, నీకు
యిండియావిరోధి హితుడు పాకిస్తాను
రీగవయ్య ఎంత రెట్టమతము,

మారె గాదు నీకు మాత్రమ్ము తెనుమ్మ
నిక్కు వుగ్రవాద్ల చేరదీస్తె?
నీకు సమలదాకు మెడబట్టిగెంటియ్య
తప్పుగాదు దీవ మున్సుగాదు।

సిఫార్స

చేదుగాదుమాకు నీకునమ్మనము,
అలవుటాటు గాల హోంజెర్తాం,
మరొకపూటనస్త మర్యాదచదిజూస్త
విప్పు! నీదుకోర్కె తీర్చినేస్త।

అనుకొంటున్నారు. ఈ దొంగల కట్ట వారిలికి రగిలా : వట్టచేతులతో పోయారు. ఆత్మకూరు బస్టాండు సైతం కొన్ని చోరీ జరిగినట్లు తెలుస్తున్నది. ఇంకీ పోలీసు తెలిసా!

బస్ ప్రమాదం- చెకింగ్ చావు

12 తేది బద్వేలునుండి వక్రవాత తిరువళ్ళుకు 200మంది ప్రయాణీకులతో వస్తుండిన బస్సు అనే పుష్పక విమానం (ఎ. పి. యన్. 8892) బ్రాహ్మణపల్లి వద్ద ఆడుపుకిప్పి సబ్ధీకాద్ది చెకింగ్ దుక్కతలం పాలైనారు, తొమ్మండికి గాయాలు అందులో ఏడుమంది పరిస్థితి సీరియస్ అన్నారు.

పంచాంగం

తొలి ఏకాదశి

28-6-1985 తేది శుక్రవారం తొలి ఏకాదశి

అర్ద్రా కార్తె

5-7-1985 తేది శుక్రవారం రాత్రి 12-01 గంటల వరకు అర్ద్రా కార్తె వుంటుంది.

ధరలు

ఆషాఢమాసంలో అన్ని వస్తువుల ధరలు వమామూగా పెరగవచ్చు.

జూన్ తిథులు

22 శని చవితి సా. 4-12 గం. వ.
23 ఆది పంచమి వ. 2-54 గం. వ.
24 సోమ షష్టి వ. 1-25 గం. వ.
25 మంగళ సప్తమి వ. 11-29 గంవ
26 బుధ అష్టమి వ. 9.07 గం. వ.
27 గురు నవమి ఉ. 6-45 గం. వ.
దశమి తె 4-19 గం వ.
28 శుక్ర ఏకాదశి రా 1-46 గం. వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

జిల్లావార్తలు

(5వ పేజీ కొనసాగింపు)

వదిపారు, గాని పై పులన్నీ చిల్లులు; మోటారు రాస్తా దొంగలెత్తుకపోయారు, ఇక నీకొక్కటే రెండుంటే రూపా యలు ఏట్లో సివల్లయింది।

కావలిలో ఇళ్ళస్థలాలకు సంబంధించి పంతనతకు బలవంతుడిదే రాజ్యం. అందులో సందేహంలేదు. అయితే 'గ్రద్దలు' 'కాకుల'మధ్య పిచ్చికొక్కల వేస్తుంటే, అధికారులు చూస్తూవూరు కోవడం సబబా? ఆక్రమణ ఎవరుచేసినా తప్పే! ఇందులో పేదవాడికి ఒకనీతి. పెద్దవాడికి ఇంకొకన్యాయం వుండకూడదు. కలెక్టర్ జోక్యంచేసుకొని ఈ విషయంలో దర్యాప్తుజరిపించి, న్యాయం జరిగేటట్లుచూడడం అవసరం.

శ్రీహరికోట సంఘం

శ్రీహరికోట హరిజన గిరిజన వుద్యోగుల సంక్షేమసంఘానికి ఈక్రింది కార్యవర్గం ఎన్నికైంది.

జి. విజయకుమార్ రిటర్నింగ్ ఆఫీసరు; ఎం. జయపాల్ అధ్యక్షుడు; ఎస్. మణి ఉపాధ్యక్షుడు; టి. రామానందం ప్రధానకార్యదర్శి; ఎన్. రంగయ్య ట్రెజరర్.

కావలి టీచరు దౌర్జన్యం

కావలి కచేరిమిట్టరోడ్డులో గుడిశె వేసుకొని కాపురముంటున్న మన్నెమేల వీరారెడ్డి కుటుంబంపై పొరుగువున్న టి. రాఘవరెడ్డి అనేటీచరు దౌర్జన్యంచేసి. గుడిశె కూల్చడమేగాక, నానా బీభత్సం చేశాడట.

కచేరిమిట్టరోడ్డు ప్రక్కన దాదాపు 50 మంది ప్రభుత్వస్థలం ఆక్రమించుకొని గుడిశెలు వేసుకున్నారట. చాలా కాలం నుంచి నిరాటంకంగా జరిగి పోతూంది ఈ ఆక్రమణల తతంగం. వారిలో టి. రాఘవరెడ్డి అనేటీచరుకూడా ఒకరట. ఈ ప్రాంతంలో ఆయన దొక్కడే 'మేడ' అట. ఈమధ్య ఆయన తన 'సామ్రాజ్యం' విస్తరించుకోవాలని కోరిక కలిగిందట.

ఆయన ఇంటిని ఆనుకునే, వీరారెడ్డి గుడిశె వుండేది. మొన్న 12 తేది రాత్రి వీరారెడ్డి ఇంట్లో లేని సమయంచూసి, రాఘవరెడ్డి కొంతమంది సాయంతో, హఠాత్తుగా ఆ గుడిశెపై దాడిచేసి ఇంట్లో ఆడవారిని దిక్కరిన్ని, గిన్నె బొచ్చెలు వీధిలో వేసి, గుడిశెను నేలమట్టం చేశారట. తర్వాత వీరారెడ్డి వచ్చి చూసు కునేవరికి, బీభత్సంగా వుందట పరిస్థితి. వెంటనే అతనువెళ్ళి పోలీసుకు ఫిర్యాదు చేశాడట. అయితే ఇప్పటివరకు పోలీ సులు ఎటువంటి చర్య తీసుకోలేదట, పాపం వీరారెడ్డి ఇప్పటికి కూలిన గుడిశెలో తలదాచుకొని వున్నాడట. ఈ విషయం కలెక్టరుకుకూడా నివేదించారు గాని, ఇంకా ఫలితం కన్పించినట్లులేదు.



దౌర్జన్యానికిగురై శిథిలావస్థలోవున్న వీరారెడ్డి ఇల్లు

నిలువుదోపిడీ

(5వ పేజీ కొనసాగింపు)

న్నారు. కొంగట్లలో శ్రీ పట్టమూరు సుందరరామిరెడ్డి ఇంట్లో 14 తేది రాత్రి 20 వేల రూపాయల విలువచేసే బంగారు నగలు దోపిడియ్యాయి. 15 తేది రాత్రి ఓ.సి. పల్లెలోని ఒకరింట్లో 30 వేల రూపాయల నగలు దోచుకొనిపోయారని

సవరణ

7-6-85 తేది జమీన్‌రైతు వార పత్రిక 11వ పేజి వల్లవకాలం నెల్లూరు జిల్లా కోర్టు E P No. 185/83 O S 2201/80, పి. శేషాచలం అడ్వొకేటు ప్రకటనలో వాయిదా తేది 24-5-85 బదులు 24-6-85 తేదిగా సవరించుకోవలసినది. —మేనేజరు.

శ్రీ గణేష్ పెన్ పాయింట్

ఆర్.ఆర్ బిల్డింగ్సు జిల్లాకోర్టు ఎదురుగా

మా వద్ద అన్నిరకములైన పెన్నులు అన్నిరకములైన నోటు పుస్తకములు మరియు స్టేషనరి సామాన్లు సరసమైన ధరకు లభించును.

సుమన్ అరెస్ట్ వెనుక సాటి నటుల కుట్ర వుందా?

తెలుగు, తమిళ చలనచిత్ర పరిశ్రమ వంతటినీ కల్లోలపరచి, సంచలనం సృష్టించిన 'సుమన్' వివాదం సద్దుమణిగింది. వెనుక మాపు ఎరుగని సినీమాయాలోకం, మెల్లి మెల్లిగా ఈ దురదృష్టకర సంఘటనను మర్చిపోతూంది. మరి కొంత కాలానికి అసలు సుమన్ అనేవాడు ఈ పరిశ్రమలో వుండివెళ్ళాడనే విషయం కూడా మర్చిపోవటం జరిగినా ఆశ్చర్యంలేదు. ఈ మాయాలోకంలో ఏదీ విచిత్రం కాదు.

ఇప్పుడిప్పుడే వృద్ధిలోకి వస్తున్న ఒక వర్ధమాన నటుడి భవిష్యత్తును నిర్దాక్షిణ్యంగా నలిపి నాశనం చేసిన ఈ సినిమాలోకంలో నిజంగా 'సుమన్' బాధ్యత ఎంత? అతను అనుభవిస్తున్న శిక్ష, చేసిన నేరం సమపాళ్ళలో వున్నాయా? సుమన్‌ను ఇంత తీవ్రంగా శిక్షించటానికి కేవలం నీలిచిత్రాలు, అందుకు సంబంధించిన బ్లాక్ మెయిలింగ్ వ్యవహారాలే కారణమా, వ్యక్తిగతంగా ఇందులో ఎవరైనా పోత్యం పెట్టుకున్నారా? ఈ దారుణ సంఘటనను వెలికి తీయటానికి కేవలం సుమన్ చేయున్నే కాక ఇంకా ఏదైనా అంతర్గతంగా దాగివున్నాయా?

ఇటువంటి ప్రశ్నలు లెక్కలేనన్ని ఇప్పుడు పరిశ్రమలో వినిపిస్తున్నాయి.

సుమన్‌కు నీలి చిత్రాలకు గల సంబంధం స్పష్టమైనది. దానిని ఎవరూ కాదనలేరు. పోలీసులు అరెస్టు చేయడానికి చాలా కాలం ముందే ఈ విషయమై వదంతులు వినిపిస్తూ వచ్చాయి. అయితే అప్పుడెవరూ వాటిని సీరియస్‌గా పరిగణించలేదు.

అయితే, ఎంతవరకు నిజమో కాని, చిత్రసీమలో ఈ రోజు తారాపథంలో వున్న ప్రసిద్ధ నటులు, నటీమణులు కూడా తమ నటజీవితం ప్రారంభదశలో బ్లూఫిలింల పైనే ఆధారపడి వుండేవారన్న వదంతులు వినిపిస్తుంటాయి. అందుకు సాక్ష్యాధారాలు కూడా చూపుతుంటారు. నైతిక విలువలకు ఆస్కారమేలేని ఈ దౌర్భాగ్య పరిశ్రమలో, నటనకోసం వచ్చే కన్నెపిల్లల శీలంతో ఆటలాడుకునే మృగాలున్న ఆటవిక సీమలో ఇటువంటి సంఘటనలు అసాధ్యం కాదు.

సుమన్ కూడా అదిలో జీవనాధారం కోసమో, చిత్రపరిశ్రమలో హావభావాలతో నిలదొక్కుకోవటంకోసమో ఈ నీచకృత్యానికి పాల్పడివుండవచ్చు. అయితే అతను అక్కడితోనే ఆగిపోయాడా, లేక పేరులోకి వచ్చిన తర్వాత కూడా ఈ దగుల్బాజీ జీవనానికి సిద్ధపడ్డాడా అనేది ప్రశ్న.

సుమన్ భాగస్వామిగా చెప్పబడుతున్న 'దివాకర్' మన ఉపరాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్‌కు సమీప బంధువట. అంత ఉన్నత కుటుంబంలో పుట్టి, అటువంటి అప్రాచ్యపు పని ఎందుకు చేశాడో మరి?

పరిశ్రమలో కొందరు చెప్పటం, సుమన్ అరెస్ట్ వెనుక కేవలం వారి బ్లాక్ మెయిలింగ్‌కు గురైన ఆడపిల్లలే కాక, పరిశ్రమలో వృత్తిలో సుమన్‌కు పోటీదారులైనవారి హస్తం వుందా అన్న సందేహం తలెత్తుతున్నది.

సుమన్‌తో సమానంగా ఇటీవల కాలంలో తెలుగుసీమలో అత్యంత వేగంగా డేరింగ్ హీరోగా పేరులోకి వస్తున్న ఒక వర్ధమాన నటుడు, వృత్తిపరంగా తనకు పోటీ లేకుండా చేసుకోవడానికి ఈ సంఘటనను తీవ్రరూపం ధరింపజేశాడనే పుకారు ఒకటి దట్టంగా వ్యాపిస్తుంది. ఈమధ్య సుమన్ తెలుగులో ఎంతో బిజీ నటుడైనాడు. అయన నటించిన చిత్రాలు కూడా విజయం సాధించడంతో, ఇప్పుడిప్పుడే నిర్మాతలు ఆయన ఇంటిముందు బారులు గట్టడం ప్రారంభించారు. ఈ పరిస్థితిలో సుమన్‌ను ఇట్నే ముందుకు సాగనిస్తే తన భవిష్యత్తుకు ప్రమాదమని భయపడిన ఆ యువనటుడు, ఎంతో నేర్పుగా, సుమన్ బలహీనతలను కనిపెట్టి, సంబంధీకులను రెచ్చగొట్టి, ఈ సాలెగూడులో ఇరికించాడని పరిశ్రమలో

—కొనసాగింపు 10వ పేజీలో

'సిఫ్కా' సన్మానాలు

నెల్లూరులో క్రమంతప్పకుండా నాటక పోటీలు, ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్న 'సిఫ్కా' ఇటీవల టౌన్‌హాల్‌లో మూడురోజులపాటు తన 8 వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకొంది. ఈసందర్భంలో, కొత్తప్రయోగంగా పౌరాణిక నాటకోత్సవాలు కూడా నిర్వహించారు. కురుక్షేత్రం, మాయాబజారు, సీతాకళ్యాణం పౌరాణిక నాటకాలు ప్రదర్శించారు.

తొలిసభకు మునిసిపల్ కమీషనర్ శ్రీ బి. ఎల్. నరసింహం ప్రారంభించారు. డి పి ఆర్. ఒ. శ్రీ వెంకటరత్నం అధ్యక్షించారు. సింహపురి సంపాదకుడు శ్రీ అ కు ల సుబ్రహ్మణ్యంను సన్మానించారు.

రెండవరోజు లాయర్ సంపాదకుడు శ్రీ తుంగా రాజగోపాలరెడ్డి అధ్యక్షతన సభ: విశాలాంధ్ర విలేకరి శ్రీ కె. వి. రమణయ్యకు సన్మానం:

చివరిరోజు ఉదయం దినపత్రిక సంపాదకుడు శ్రీ ఎ.బి.కె. ప్రసాద్‌కు నార్ల గారిపేరుతో ఒక అవార్డు సమర్పించారు. ఈ సభకు శ్రీ వి. వి. కృష్ణయ్య అధ్యక్షించారు: జి. ప చైర్మెన్ డాక్టర్ బాలచెన్నయ్య, మాజీ ఎమ్మెల్సీ శ్రీ మాదాను గంగాధరం, ఎమ్మెల్సీలు శ్రీరామకృష్ణారెడ్డి, శ్రీ దుర్గాప్రసాదరావు, డిప్యూటి డైరెక్టర్ శ్రీ ఎం. చంద్రశేఖరయ్య, జగదేవిపేట సర్పంచ్ శ్రీ జక్కా రంగారెడ్డి, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీ శర్మ, గోల్డ్‌స్పాట్ కంపెనీ అధినేత శ్రీ చిదంబరం తదితరులు ప్రసంగించారు. శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు సభ నిర్వహించారు. సిఫ్కా కార్యదర్శి శ్రీ నాదెండ్ల సుబ్బారావును అందరూ ప్రశంసలతో ముంచెత్తారు. ——

రు. 10/- లకే కిలో స్టెయిన్‌లెస్ స్టీల్ సామాను

మా శ్రీ చక్ర స్కీములో

మెంబరుగాచేరి రు. 10/-లకే 1 కిలో స్టెయిన్‌లెస్ స్టీలు సామానులు పొందండి.

ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే, అన్నివివరాలకు నేరుగా సంప్రదించండి

శ్రీ కృష్ణా మెటల్ స్టోర్స్

బనారస్‌హోల్ ప్రక్కన, చిన్నబజారు – నెల్లూరు

వై. కృష్ణమూర్తి, ప్రొప్రయిటర్.

త్రీ-డి యుగం అప్పుడే సమాప్తం!

తెలుగువాళ్ళది ఏ దివ ట్నా సేం వెర్రి; పైగా అనుభవరాహిత్యం.

నాలుగునెలల క్రితం 'చిన్నారిచేతన' త్రీడి చిత్రం విడుదలై విజయం సాధించినప్పుడు, అది చూసి కన్నుకుట్టిన నిర్మాతలు మేమంటూ మేమని పోటీపడుతూ త్రీడిచిత్రాలనిర్మాణానికి పూనుకున్నారు. ఏ రోజు దినపత్రిక తీసిచూసినా, ఒక కొత్తచిత్రం త్రీ డి లో రాబోతున్నట్లు పేజీలకుపేజీలు ప్రకటనలు కన్పించేవి. కొందరైతే నటీనటుల పేర్లు కూడా ప్రకటించేశారు. ఆ జోరుచూస్తే, తెలుగు చిత్ర పరిశ్రమలో త్రీడియుగం ప్రారంభమైందా అన్పించింది.

కొత్తమోజు ఆ ఏ మై పో యిం దో, ఇప్పుడొక్క నిర్మాతా త్రీడీలపట్ల ఆసక్తి చూపడంలేదు. ఇప్పటికే షూటింగులు మొదలుపెట్టిన నిర్మాతలు కూడా ఇప్పుడు పునరాలోచనలో పడ్డారని వినికిడి.

చేతన తర్వాత విడుదలయిన హిందీ, ఇంగ్లీషు త్రీడి చిత్రాలు ఫెయిల్‌కావడం, పైగా థియేటర్ల యజమానులు త్రీడి ప్రదర్శనకు అనుగుణంగా తెరను అమర్చుకోలేక అవస్థపాలు కావడం, కేవలం ఎ క్లాస్ సెంటర్లలో మాత్రమే ఈ చిత్రాలు విడుదల చేయవలసిరావడం నిర్మాతల వెనుకంజకు కారణమంటున్నారు. కారణం ఏదైతేనేమి, తెలుగులో త్రీ డి యుగం ఇం త టి తో సమాప్తమైందని చెప్పొచ్చు.

సత్యనారాయణకు హిందీఛాన్స్

తెలుగు క్యారెక్టర్ నటుడు సత్యనారాయణకు హిందీఛాన్స్ లభించింది. 'కర్మ' అనే 70 ఎం ఎం చిత్రంలో సత్యనారాయణ విలన్‌గా నటిస్తున్నాడు. భారీ చిత్రమిది. దీనికి సుభాష్‌ఘయ్ నిర్మాత.

ఇప్పటివరకు తెలుగు నటీమణులు, దర్శకులు హిందీ సీమలో స్థానం సంపాదించుకుని, పేరు ప్రతిష్ఠలతో పాటు అపారమైన సంపద ఆర్జిస్తున్నారు.

సినిమావార్తలు

మరొక దర్శకుడు

ఈమధ్య తెలుగుపరిశ్రమలోకి అన్ని రంగాలలోనూ కొత్తరక్తం ప్రవేశిస్తుంది. కోదండరామరెడ్డివంటి కొత్త దర్శకులు అచిరకాలంలోనే అగ్రస్థానాలు ఆక్రమిస్తున్నారు. ఇప్పుడు మరొక కొత్త దర్శకుడు రాబోతున్నాడు.

నరేంద్రమూవీస్‌వారు నిర్మిస్తున్న 'కసాయిగుండెలు' చిత్రానికి కొండపేటి సత్యం అనే యువదర్శకుడు దర్శకత్వం వహిస్తున్నాడు అయన చాలాకాలంనుంచి సహాయదర్శకుడుగా పరిశ్రమలో అనుభవం సంపాదించినవాడే. —

తెలుగింటి ఆడపడుచులకు సదవకాశము

మురళీకృష్ణ A.N.M./M.P.H.W. (మహిళల) నర్సు ట్రెయినింగ్ కాలేజి

దర్గామిట్ట సుజాతమ్మ కాలనీ, నెల్లూరు-3. ఫోన్ : 6107

A.P. Govt. రికగ్నైజ్డ్ No. 1737/K1/84 M.H. Dept. Date 5-10-84

A.P. Govt. APNMC పర్మిషన్ నెం. MPHW/ANM/323/84

లేబరేటరీ, లైబ్రరీ, ఉత్తమ శిక్షణ ఇచ్చు టీచర్లు-హాస్టలు వసతి మొదలగునవి కల్గిన ఏకైక సంస్థ.

ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ & AP నర్సింగ్ కౌన్సిలు రూల్సు ప్రకారము నడుపబడుచున్న సంస్థ IIIrd. బ్యాచ్ కొరకు దరఖాస్తులుకోరబడుచున్నవి. అర్హతలు : 1) 10th పాసయినవారు 2) 17 సంవత్సరములు పైన 35 సం॥ లోపు వయస్సు కల్గినవారు 3) పెండ్లికానివారు విడాకులు పొందినవారు భర్తనుకోల్పోయినవారు అర్హులు. 4) రూ. 125/-స్టయిపెండ్ ప్రభుత్వం వారు ఇచ్చెదరు. 5) విధిగా హాస్టలులో వుండవలెను పై సంస్థలో చేరి ట్రయినింగ్ పొందగోరువారు రు. 10/- M.O చేసి దరఖాస్తుఫారం పొందవచ్చును. ఇతర వివరములకు ఈ క్రిందివారిని సంప్రదించండి.

డా॥ పి. బి. వి ఎల్. ప్రసాద్ MBBS మెడికల్ ఆఫీసరు.

శ్రీమతి బి. సుందరరావు Retd. Supt. Nursing ప్రిన్సిపాల్

సి హెచ్. గోపాల్, సెక్రెటరి, కరెస్పాండెంటు.


PEN PUB - 143.

భోక్తల అభిరుచులతో ఏకమై మమేకమై
ప్రత్యేక శ్రద్ధతో తయారు చేస్తున్న వంటకాలు!
మరలా రావాలనిపించే.. మరపురాని రుచులందించే
తాజా మాంసాహార శాఖాహార ఫలహారాలు!
మీ ఆగమనం కోసం మీ అభిమానం కోసం

నీలిమ రెస్టారెంట్ A/C

ఏ.సి. విగ్రహం సమీపం నెల్లూరు

ఎదురు చూస్తోంది అనవరతం సంతృప్తి పరచడమే మనోరథం!



ఫోన్: 6217

జనవాణి

(3వ పేజి కొరవ)

సహకార పౌష్ఠికత్వం ఏర్పడింటకూడా ఈకాలంలోనే; 800 బోరింగులు వేశారు. 10 హరిజనవాడలలో శ్రీరామ మందిరాల కట్టారు. జిల్లాలో ప్రథమంగా సమగ్ర శిశు సంక్షేమపథకం ప్రారంభమైంది ఉదయగిరిలోనే,

భూగర్భజలాల అన్వేషణ విరివిగా జరిగింది ఈ సమయంలోనే; హైదరాబాదు, విజయవాడ, బెంగుళూరు, వినుకొండ తదితర దూరప్రాంతాలకు బస్సుసౌకర్యం ఏర్పడింది ఈ కాలంలోనే.

చెప్పుకుంటూపోతే, ఉదయగిరితాలూకాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగింది, ఈ సమయంలో; పిడివెనుక అనాటి ఎమ్మెల్యే శ్రీ వెంకయ్యనాయుడు కృషి, అప్పుడున్న ప్రభుత్వాల సహకారం కూడా పూర్తిగావున్నదనేది అందరికీ తెలిసిన సత్యం. ఈ సత్యం పంచీవరెడ్డిగారికి తెలియకపోవడం విచారకరం, పైపెచ్చు ఈ రెండు తాలూకాలూ వెనుకబడి వుండడానికి తన కార్యశే ఎక్కువ నే వగ్నసత్యాన్ని పంచీవరెడ్డి మరచినట్లుంది.

మానిర్మల 10 పైసల డీలక్స్ వక్కపొడి రుచిచూడ తగినది

నిర్మల నట్ పౌడర్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ
ట్రంకురోడ్డు – నెల్లూరు

వొమ్మిన సుబ్రహ్మణ్యం అండ్ సన్స్
సంతపేట :: నెల్లూరు.
ఫోన్లు : అంగడి 3335 ఇల్లు 3738
మీ భవన నిర్మాణమునకు కావలసిన

ధర తక్కువ **శిల్పా సెమ్** మన్నిక ఎక్కువ

40 కేజీల బస్తా 1-కి రూ. 40-00లు మాత్రమే
శిల్పాసెమ్ కట్టుబడికి, లాదుపనికి; పూతపనికి వైట్‌వాషింగుకు
ఉపయోగించవచ్చును. వాడే విధానము :
కట్టుబడికి ; ఒక టకారా శిల్పాసెమ్ : 8 టకారాలు ఇసుక కలుపవలెను.
లాదుపనికి ; ఒక టకారా శిల్పాసెమ్ ; 8 టకారాలు ఇసుక కలుపవలెను.
పూతపనికి ; ఒక టకారా శిల్పాసెమ్ : 4 టకారాలు ఇసుక కలుపవలెను.
ఒకబస్తా శిల్పాసెమ్ 6 అంకణములు ఇంటికి లోపల బయట
వైట్ వాషింగ్ చేయవచ్చును.
గమనిక : ఒకబస్తా శిల్పా సెమ్‌తో 500 ఇటుకలకు కట్టవచ్చును, గామగ వేయనవసరములేదు, కాళ్ళతో తొక్కనవసరంలేదు. గ్యారంటీ ఇవ్వబడును.

తాలూకాలవారీగా స్టాకిస్టుషిప్‌లు ఇవ్వబడును,

★ ఆహ్వానము ★

అల్లూరులో-చండీశతరుద్రయాగం.

భక్తమహాశయులారా! దేశసౌభాగ్యార్థం నెల్లూరుజిల్లా అల్లూరుపందుగల శ్రీ బ్రహ్మానంద గీతాశ్రమమందు శ్రీ సిద్ధగిరి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ భక్తబాలాజీనంద భారతీస్వాములవారి పర్యవేక్షణలో శ్రీ చండికాకాలపరమేశ్వరీ ప్రీతిగా

– ఓం శక్తి సత్రయాగం –

20-7-85 మొదలు 9-8-85 వరకు అఖండిత దీక్షతో జరుపబడును. శ్రీ ... వారి అనుజ్ఞాశీర్వాదములతో జరుగు అరుదైన ఈ మహాయాగము ... ప్రత్యక్షముగా కానవాగుటకు భక్తులెల్లరు పాల్గొని యథాశక్తి ... తమ ధనధాన్యములను విరాళముగా అందజేసి దైవకృపను పొంద... చున్నాము.

సిద్ధేశ్వరానంద స్వామి
శ్రీ బ్రహ్మానంద గీతాశ్రమం-అల్లూరు
కోవూరు తాలూకా-నెల్లూరు జిల్లా

నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటం

దేశంలో ఎన్నో ప్రైవేటు సంస్థలు నిరుద్యోగులను నిలువుదోపిడీ చేస్తున్న సంగతి తెలిసిందే. కానీ ప్రభుత్వసంస్థలు కూడా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుకోవడం బాధాకరం.

నెల్లూరుజిల్లా కలెక్టర్ ఆఫీసులో, ఆఫీసు అసిస్టెంట్ల ఉద్యోగాలకోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో కలెక్టర్ సుజాతారావు గారు భారీఎత్తున వ్రాతపరీక్షలు నిర్వహించారు. వున్నది 60 పోస్టులే అయినా దాదాపు 6 వేలమంది అభ్యర్థులు ఈ పరీక్షలు వ్రాశారు. పదవతరగతి కనీసార్హతగా పేర్కొనబడినప్పటికీ, పోస్టు గ్రాడ్యుయేట్‌లు వందలాదిమంది వచ్చి ఈ పరీక్ష వ్రాశారు.

ఆ పరీక్షలు వ్రాసినవారిలో 150 మందిని గత మేనెలలో ఇంటర్వ్యూకి పిలిచారు. కలెక్టర్‌గారే స్వయంగా ఇంటర్వ్యూ జరిపి పాలధర సెంపునుంచి పంజాబ్ సమస్యవరకూ ప్రశ్నలవర్షం కురిపించి అభ్యర్థుల్ని ఎన్నికచేశారు.

ఇదంతాజరిగాక, ఆ పోస్టుల్ని రద్దు చేస్తున్నట్లు ఆం. ప్ర. సర్వీసుకమిషను వారినుంచి దాన్నికబురు చల్లగావచ్చింది. పాపం, ఇంటర్వ్యూలో నెగ్గిన అభ్యర్థులు ఘోరంగా నిరాశచెంది చతికిలపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతికోసే కలెక్టర్ గారు ఈ పరీక్షలు జరిపారట, ఇప్పుడు ఇంతజరిగాక ఆ పోస్టులు రద్దుచేయడం కలెక్టర్‌ను అవమానించడంకాదా? నిరుద్యోగులతో ఆటలాడుకోవడంకాదా?

కలెక్టర్‌గారు ఈ విషయంలో ప్రభుత్వంతో పోరాడి అయినా, నిరుద్యోగులకు న్యాయంకల్గించాలని కోరుతున్నాము.

అల్లూరు -తిరుమూరు సుధాకరరెడ్డి

సహకార క్షేత్రాల బాటలో సామూహిక బావులు

అర్జునరావు కలెక్టర్‌గావున్నకాలంలో జిల్లాలో వందలాది సహకార వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పారు. బీదాలిక్కికి బంజరుభూములు కేటాయించి, సేద్యం కోసం బావులు త్రవ్వించి, ఇంజన్లు పెట్టించి, పేదవారినినమ్మలేక, ఆ క్షేత్రాలకు ఆర్.డి.ఓ, లను అధిపత్యాలుగా నియమించారు. దీనివల్ల భూమికల్గిన వారికి ఎటువంటి బాధ్యతా లేకుండాపోయి నిర్లక్ష్యం చేయడంతో ఆ క్షేత్రాలన్నీ నిరుపయోగమైపోయాయి. అప్పుడు ఒక్కొక్క బావికి 10 వేల రూపాయలు ఇస్తే, కొందరు సగం త్రవ్వి వదలి పెట్టారు; కొంతమంది పైపైన గుంటలు తీసి, మానివేశారు. ఇచ్చిన ఇంజన్లుకూడా లేకుండాపోయాయి; కానీ చెడి పనికిరాకుండా పోయాయి; చివరకి ఆ పథకమే నవ్వులపాలైపోయింది.

ఇప్పటి కలెక్టర్ కుమారి సుజాతా రావుగారుకూడా అటువంటి పథకమే కొత్తగా చేపట్టారు, సామూహిక బావుల త్రవ్వకంపేరుతో వేలాది రూపాయలు మంజూరు చేస్తున్నారు, అసైన్‌మెంట్ పొలమున్న హరిజనులకు వీటిని కేటాయిస్తున్నారు.

అయితే ఇక్కడా పాత పొరపాటే జరుగుతున్నది, కలెక్టరుగారు పేదలను నమ్మలేక, వీటికి అధికారులను బాధ్యులను చేస్తున్నారు. వారు, బావులు త్వరత్వరగా త్రవ్వి కలెక్టర్‌గారి మెప్పు పొందాలనే ఆతృత ప్రదర్శిస్తున్నారు తప్ప వాటివల్ల కల్గవలసిన ప్రయోజనాలపట్ల దృష్టి పెట్టడంలేదు.

అసలు, పాత సహకార వ్యవసాయ క్షేత్రాలను ఒకసారి పరిశీలించి, ఇప్పటికి త్రవ్విన బావులను పూడిక తీయించడం, పూర్తికానివాటిని త్రవ్వించడం చేసే తక్కువఖర్చుతో మేలు జరుగుతుంది. వాటిని అశ్రద్ధచేసి, కొత్తవి త్రవ్వడం దండుగ. పాతబావులను పునరుద్ధరించి, వాటికి ఇంజన్లు బిగించి, వాటికి ఆర్థిక స్తోమతకలుగజేస్తే ప్రయోజనం. ఆ దృష్టి లేమంటే, అవి అనుభవించిన స్థితినే సామూహికబావులుకూడా అనుభవించడం ఖాయం.

ఉదయగిరి -ఎం.వి. నారాయణరెడ్డి
సమితి అధ్యక్షుడు

—

కందుకూరు

(4 వపేజి కొరవ)

పెండ్లి విందులో విషం- 300 మంది ఆస్పత్రిపాలు

కందుకూరు తాలూకా కావరంలో ఇటీవల ఒక పెండ్లి విందు 300 మంది అతిథులను ఆస్పత్రి పాలుజేసింది.

ఒక వివాహం సందర్భంగా రాత్రి మిగిలిన దాతలో, పప్పుకలిపి మరునాటి ఉదయం వండారట, దానితో అది విషంగా మారిపోయిందట. దీనికితోడు దారు కలిపిన గిన్నెకు చిలుముపట్టివుండడంతో కలరావ్యాధికి రకమైన విష పదార్థ ఒకటి తయారైందట! రెండు కలిసి, అది తిన్న నాలుగువందలమందిలో, మూడు వందల మందిక్కి ప్రమాదంతెచ్చిపెట్టింది. వీరిలో 85 మంది పరిస్థితి తీవ్రంగా వుందట అందులో 10 మంది పిల్లలు.

అదృష్టవశాత్తు అపెళ్ళిలో ఒక లేడీ డాక్టర్ వుండడంవల్ల, ఆమె వెంటనే ప్రమాదం పసిగట్టి, స్థానికంగావున్న ఇంకొక ప్రైవేటు డాక్టరు సహాయంతో అందరికీ వైద్యం అందించి ప్రమాదం తప్పించారట.

—

సుమన్

9 వ పేజి కొరవ

చెవులు కొరుక్కుంటున్నారు.

పెద్దింటి ఆడపిల్లలను తన తుచ్ఛ కోరికలు తీర్చుకోవడానికి, అక్రమ సంపాదనకు వాడుకొని వుంటేమాత్రం సుమన్‌ను అరెస్టుచేయడంకాదు, సంఘ బహిష్కారానికి గురిచేయాలి, అయితే ఎప్పుడో చేసినతప్పుకు, ఇంకొకరి కుట్రకు బలైవుంటేమాత్రం అందరూ సీమదైనా సానం పానభూతి చూపవలసి వుంటుంది.

ఇదిట్లావుంటే సుమన్‌తో సగం సగం చిత్రాలు నిర్మించినవారు, అడ్వాన్సులిచ్చి కాల్షీట్లు కుదుర్చుకొన్న నిర్మాతలు ఈ సంఘటనవల్ల తప్పుకూలిపోయారు. వారి పరిస్థితి అయోమయంగావుంది, ఇంకొకప్రక్క, మద్రాసులో థియేటర్ల ఎదురుగా ప్రేక్షకులు నిరసన ప్రదర్శనలు చేయడంతో, పంపిణీదారులు వాటిని విడుదలచేయడానికి జంకుతున్నారు,

అయితే ఆంధ్రదేశంలో మాత్రం సుమన్ చిత్రాలు మామూలుగానే ప్రదర్శింపబడుతున్నాయి. ఇటీవలే విడుదలయిన అమెరికా అల్లుడు చిత్రం కొంతకు కొంత విజయం సాధించడం ఇంకా విచిత్రం. నటుల వ్యక్తిగత జీవితాలకు, సినిమాలకు సంబంధం పోల్చిచూసుకోలేనంత సహనమూర్తులైపోయారు మన ప్రేక్షకులు. —

ముస్తాబులో మార్పు!



పరిక్రొత్త అకర్షణీయమైన సీసాలలో
లోధ్ర
బాధారహిత ప్రకృతి సిద్ధమయిన ఆరోగ్యమును స్త్రీలకు 80 సంవత్సరములుగా ఇచ్చుచున్నది.
ఉచిత వైద్య సలహాకు ఈ కూపనును పూర్తిచేసి మీ డాబుతో పంపండి.
పేరు: ....
విలాసము: ....
.... PIN ....
ఏజంట్లు:
సీతారామ్ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్.
విజయవాడ - సికిందరాబాద్
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

Hurry up................
ALLWYN Refrigirators
are available at a very special discount of Rs. 300/-
for a limitted quantity only

Better living starts with
ALLWYN



Welcome to the growing Allwyn Family
SALES & SERVICE
BABU ELECTRONICS
KAPU STREET – NELLORE
Phones : 4212 – 5078

మండలాలు

(4వ పేజీ కొరవ)

వరవమటివాయుడువల్లె, చుంచులూరు, దర్మారావుచెరువుపల్లి, పొంగూరు, చిన మాచనూరు, నాగరాజపాడు.

మొత్తం 21 గ్రామాలు.

దుత్తలూరు

రెడ్డుపాడు, వ్రతవాత, మందళ్ళవల్లి, మందళ్ళ నాయుడువల్లె, దుత్తలూరు, సోమంశేగర, వెంకటంపేట, అయ్యన్న వల్లె, పావంపల్లె, నందిపాడు, కొత్తపేట, బ్రహ్మేశ్వరం, యెరుకొల్లు, భైరవరం, రాచవారిపల్లె, తిమ్మాపురం.

మొత్తం 17 గ్రామాలు

వరికుంటపాడు

తోటలచెరువుపల్లి, పెద్దిరెడ్డి పల్లి, పామూరుపల్లి, తూర్పుపాలెం, తొడుగు వల్లె, కొండాయపాలెం, విరూరు, గొల్లి వల్లి, మహమ్మదాపురం, వేంపాడు, దామన్‌చెర్ల, దక్కనూరు, కవియంపాడు భాస్కరాపురం, వరికుంటపాడు, తూర్పు బోయమడుగుల, జలిదేలుమంగాపురం, గున్నిడి, కాంచెరువు, యత్రంరెడ్డిపల్లె, ఇక్కుపల్లె, తూర్పు చెన్నంపల్లె, జడదేవి, తిమ్మాపురం, తూర్పురొంపిదొడ్ల, నరసింహాపురం, రామదేవంపాడు, గణేశ్వరపురం, బొంగరాయలపాడు.

మొత్తం 28 గ్రామాలు.

సీతారామపురం

చింతోడు, వల్పులేటిపల్లి, చిన్నవాగం వల్లి, పెదవాగంపల్లి, గుండుపల్లి, మూరం రెడ్డిపల్లి, జయపురం, దేవిశెట్టిపల్లి, సీతారామపురం, నారాయణంపేట, వంద్రంగి, వింగారెడ్డిపల్లె, అయ్యవారి పల్లె, దేవరాయసూర్యాపల్లె, బాలాయపల్లి, అనినేనిపల్లి, నెమళ్ళదిన్నె, గంగవరం, వదమటిరొంపిదొడ్ల, దేవమ్మ చెరువు, వెంపల్లికోట.

మొత్తం 20 గ్రామాలు.

ఉదయగిరి

అర్లపడియ, వప్పులవారిపల్లె, కోటాయపల్లె, గండిపాలెం, కృష్ణంపల్లి, కుర్రపల్లి, కరువాలపల్లి, పుల్లాయపల్లి, గన్నేపల్లి, మున్నంవారి చింతల, గుడి వరవ, తిరుమలాపురం, ఉదయగిరి, బండగానిపల్లి, గంగులవారి చెరువుపల్లి, చాదేపల్లి, అంవవసముద్రం.

మొత్తం 21 గ్రామాలు

ఆత్మకూరు

కరకండ్ల, అరవీడు, కరటంపాడు, నారంపేట, చిరువెళ్ళ అగ్రహారం, బోయల చిరువెళ్ల, పల్లినగరం, వమిడిపాడు, నెల్లూరుపాలెం, ఆత్మకూరు, బట్టేపాడు కమపూరుపల్లి, బండారుపల్లి, దేపూరు, జంగాలపల్లి, నువ్వూరుపాడు, నాగుంపాడు, మహిమలూరు, గండ్లవీడు, బొటికర్లపాడు, వాసిలి.

మొత్తం 21 గ్రామాలు

అనుమసముద్రంపేట

గుంవల్లపాడు, జమ్మవరం, కావలి యడవల్లి, అక్బరాబాద్, కూవలమ్మ పాడు, జివ్వలగుంటపల్లి, శ్రీకొలను, హసనాపురం, చిరమన, చందలూరు పాడు, అనుమసముద్రం, కాకర్లపాడు, వందిపాడు, అనుమసముద్రంపేట, పునుగోడు, రాజవోలు, పెదబ్బిపురం, చవట భీమవరం, అబ్బాసాహెబ్‌పేట (గుడిపాడు) కలుగోగులపాడు (చంద్రపడియ మజరా) దూబగుంట, కొవ్వూరుపాడు, కొండమీదకొండూరు, వేల్పులగుంట.

మొత్తం 24 గ్రామాలు

అనంతసాగరం

శేపూరు, మినగల్లు, శేషరాయపల్లె

బిట్ వన్, బిట్ టు వెదుపువల్లె, అనంతసాగరం, ఇనగలూరు, అమరి చిరువెళ్ళ, గౌరవరం, కొలిజాపురం, బొమ్మవరం, దావురాళ్ళపల్లి, కన్నెపల్లి (మంగుపల్లి) కామిరెడ్డిపాడు, పాతళ్ళపల్లె, ఉప్పలపాడు, వదమట కంభంపాడు, సోమశిల, వరికుంటపాడు, మొత్తం 19 గ్రామాలు

పొదలకూరు

మూరాయపాలెం, విరూరు, మహమ్మదాపురం, కాటవర్తి, బత్తులవల్లెపాడు, వళ్ళపాలెం, వెలిగంటిపాలెం, నేదూరు వల్లె, నిందుకంవల్లె, భోగసముద్రం, నావూరు, ప్రభగిరిపట్నం, ఆల్తుర్తి, శేవళ్ళయ్యగుంటపాలెం, పులికొల్లు, వావింటవర్తి, అంకువల్లె, మొగళ్ళూరు, ఉచ్చువల్లి, గుకవాయపాలెం, కమవర్తి, వందివాయ, అయ్యగారిపాలెం, తోడేరు, పొదలకూరు, దాటగొల్లు, మరుపూరు, ఊట్లపాలెం, డగ్గుంట, దేగపూడిరాజుపాలెం, దుగ్గుంటరాజుపాలెం, దేగపూడి, ఇనుకుర్తి, మర్రిపల్లెపార్లపల్లె, బిరదవోలు

మొత్తం 38 గ్రామాలు.

చేజర్ల

కోటితీర్థం, యవమదల, బిల్లుపాడు, చిత్తలూరు, వావిలేరు, పాదేరు, చేజర్ల, తిమ్మాయపాలెం, గొల్లపల్లె, పెరుమాళ్ళ పాడు, పాతపాడు, పెళ్ళూరు, మాముదూరు, ఏటూరు, నెర్నూరు, కాకివాయ, నాగులవెల్లటూరు, కాలాయపాలెం.

కలువాయి

కుల్లూరు, మాదన్నగారిపల్లె, బ్రాహ్మణపల్లి, బద్దెవోలు, కలువాయ, ఇస్కపల్లి, నేకునపల్లి, తోపుగుంట అగ్రహారం, తోపుగుంట, తెలుగురాయపురం, కమ్మపూడిపల్లి, చినగోపవరం, చింతలపాలెం, ఉయ్యాలపల్లి, యెర్రబల్లి, కోటూరుపల్లి, చీపినాపి, చింతలాత్మకూరు, వల్లకొండ, శేషమనేనిపల్లి, దాచూరు, వెడ్లూరు

మొత్తం 28 గ్రామాలు.

రాపూరు

పెనుబర్తి గోవవసముద్రం, పెనుబర్తి గోనుపల్లి, కానులనాటివారి అగ్రహారం, అకిలివలస, లింగపాలెం, మద్దమళ్ళ, గుండవోలు పూడి, గుండవోలు, ఈపూరు, నెల్లిపల్లి, తూమాయ, తానంచెర్ల, కంబాలపల్లి, తోకపాలెం, కలిచేడు, కానాయపాలెం, అదూరుపల్లి, నాయుడుపల్లి, వంకుడాత్రిపల్లి, పెపినాపి అక్కమాంబపురం, గుండూరుపల్లి, గిలకపాడు, చుట్టుపాలెం, గోనువరపాయపాలెం, వీరాయపాలెం, బొజ్జనపల్లి, పులిగలపాడు, రావిగుంటపల్లి, రాపూరు, వంగిలి కోటూరుపాడు, బందేపల్లి, సిద్ధవరం, జోరేపల్లి, జోరేపల్లి అక్కమాంబాపురం, మునగల వెంకటాపురం, తెగచెర్ల, గరిమెనపెంట.

— —

ఊరూ—పేరూ

(4వ పేజీ కొరవ)

కొద్ది గృహములు కల్గియుండి (చిన్నదైన గ్రామ) చిన్నగ్రామ అని పేరు కల్గినది.

పై రెండు గ్రామములు, ఘటికాస్థానములై వైదికవిద్యలు, ధర్మాధర్మ నిర్ణయమునకు ఉనికిపట్టయిన గ్రామములుగా ఒకనాడు వెలుగొందినవి.

వేనాడు, ఇరకం

శ్రీహరికోటలో రాకెట్ కేంద్రం స్థాపించక ముందు, రస్తా సూళ్ళూరుపేటమీద వేయకముందు, శ్రీహరికోట ద్వీపానికి తడమండి వేనాడు ఇరకం ద్వీపాల మీదుగా ప్రయాణించేవారు. ఈ రెండు ద్వీపాలమధ్య 4 మైళ్ళ దూరముంటుంది. వేనాడు జనాభా 1500; ఇరకం జనాభా 700.

వేనాడు ఇరకం అనేవి రెండు తమిళ పదాలు. ఇలక్కం, ఇలగం (లంక) నుండి ఇలక్కంగా మార్పుచెంది వుంటుంది.

వేనాడు, తమిళార్థం వే-వేళ్ళ. తెలుగర్థ వేము, సముద్రంద్వారా దొంగరవాణా అరికట్టడానికి యీ ద్వీపాన్ని చెక్‌పోస్టు మాదిరి ఒకనాడు ఉపయోగించేవారట. అందువల్ల వేనాడైంది. దేసూరు రెడ్లలో వేనాటి అనే యింటిపేరుగలవారున్నారు. వ్యవహారంలో యీవాటివారంటారు.


వేనాటిలో ఒకేచోట, శివ, విష్ణు దేవాలయాలున్నాయి. ఆ దేవతలను శృంగేశ్వరుడు, పెరుమాళ్ళు అనే పేరిటపే పిలుస్తారు.

— —

National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాడ్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చిలైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.





National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

విజయవంతమైన 70 వ రోజు

శతదినోత్సవానికి ఉరకలువేస్తున్న ఈ ఏటి వేటిచిత్రం



20-6-85 నుండి "న్యూటాకీస్" లో

రోజూ 3 ఆటలు

ప్రదర్శన వేళలు : 2-45 గం, 6-15 గం, 9-45 గం.

-కళ్యాణి ఫిలింస్-నెల్లూరు